క్లుప్తంగా

నీట్ ర్యాంకర్‌కు సత్కారం



రశ్మితను సత్కరిస్తున్న మంత్రి

సత్తుపల్లి: సత్తుపల్లికి చెందిన గండికోట రశ్మిత ఇటీవల విడుదలైన నీట్ ఫలితాల్లో జాతీయ స్థాయిలో 52వ ర్యాంక్, తెలంగాణలో రెండో ర్యాంకు సాధించగా రాష్ట్ర విద్యాశాఖామంత్రి సబితా ఇంద్రారెడ్డి సన్మానించారు. ఆమెను హైదరాబాద్ గురువారం సత్కరించి జ్ఞాపిక అందజేశారు. రశ్మిత తల్లిదండ్రులు డాక్టర్ గండికోట రమాకాంత్, డాక్టర్ వసుమతీదేవి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పెనుబల్లి : పెనుబల్లి 132/33 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌లో శుక్రవారం మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని పెనుబల్లి సెక్షన్, లంకపల్లి సెక్షన్ జేఈలు రవి తేజ, భుజేంద్రకుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 6 గంటల నుండి 11 వరకు పెనుబల్లి, తుమ్మలపల్లి, లంకపల్లి, లంకాసాగర్, మర్లకుంట సబ్ స్టేషన్ల పరిధిలో సరఫరా నిలిచిపోతుందని పేర్కొన్నారు.

కేసీఆర్ పాలనే శ్రీరామరక్ష

కొణిజర్ల: తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ గా మారుస్తున్న సీఎం కేసీఆర్ నేతృత్వంలోనే ప్రభుత్వ పాలనే ప్రజలకు శ్రీరామరక్ష అని వైరా మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్‌లాల్ అన్నారు. మండలంలోని తనికెళ్ల గ్రామ సమీపంలోని శ్రీ సిటీ-2 లో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ విజయానికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కిలారు కిరణ్‌కుమార్, సిరియాల, లాలయ్య, సైదులు, పిచ్చయ్య, వెంకటేశ్వర్లు, వెంకన్న, నాగరాజు, ప్రసాద్, వెంకటేశ్వరరావు, రంజాన్ పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

మధిర: మధిర రైల్వేస్టేషన్ సమీపంలోని రామాలయం వద్ద గుర్తుతెలియని వ్యక్తి(70) గురువారం మృతి చెందాడు. కొంతకాలంగా భిక్షాటన చేస్తున్న వ్యక్తి అనారోగ్యంతో మృత్యువాత పడ్డాడు. రైల్వే హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యాన మృతదేహాన్ని కానిస్టేబుల్ రమేష్, ఆదరణ ఫౌండేషన్ నిర్వాహకులు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

హైస్కూల్ ఆవరణలో బోరు

కల్లూరురూరల్: మండలంలోని వెన్నవల్లి హైస్కూల్ ఆవరణలో విద్యార్థులు, ప్రజల సౌకర్యార్థం సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ యాక్షన్ సంస్థ(సీడీఏ) బోర్ వేయించింది. ఈ బోర్‌ను ఎంపీటీసీ ఉప్పు సుబ్బారావు గురువారం ప్రారంభించారు. బీఆర్ఎస్ నాయకులు మత్తె సత్యం, వర్ధబోయిన తిరుపతిరావు, హైస్కూల్ ఉపాధ్యాయులు గురవయ్య, ఖమ్మంపాటి సుందర్‌రావు, కంచెపోగు కుటుంబరావు, పాశం కృష్ణ పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరి

పెనుబల్లి : బాలికలు వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని లంకాసాగర్ పీహెచ్‌సీ వైద్యురాలు హఫీజా తస్లీన్ తెలిపారు. గురువారం అడవిమల్లెల గురుకుల పాఠశాల విద్యార్థినులకు పోషకాహారం ప్రాముఖ్యత, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి లక్ష్మి, స్టాఫ్ నర్సు వెంకటలక్ష్మి, హెల్త్ సూపర్‌వైజర్ ప్రకాశ్‌రావు, ఏఎన్ఎం కుమారి, నాగమణి, ఆశ కార్యకర్తలు యశోద, కుమారి, రమాదేవి, నిర్మల పాల్గొన్నారు.

పాఠశాలకు కుర్చీల వితరణ

సత్తుపల్లిటౌన్: మండలకేంద్రంలోని పాతసెంటర్ ప్రాథమిక పాఠశాలకు గురువారం మున్సిపల్ కౌన్సిలర్ గుండ్ర రాఘవేందర్ 50 కుర్చీలను హెచ్‌ఎం చిత్తలూరి ప్రసాద్‌కు అందించారు. ఉపాధ్యాయులు నాగమణి, జయశ్రీ, నర్సింహారావు, పవన్, అహ్మద్, ఎస్ఎంసీ బాధ్యులు సుకూర్ పాల్గొన్నారు.

సత్తుపల్లిరూరల్: పట్టణంలోని గాంధీనగర్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు తాను పని చేస్తున్న పాఠశాలలో తాగునీటి కోసం తరగతికి ఒకటి చొప్పున వాటర్ క్యాన్లను గురువారం వితరణగా అందించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

చింతకాని: మండల పరిధిలోని సీతంపేట గ్రామానికి చెందిన కిలారు వెంకటనారాయణకు మంజూరైన సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కును గురువారం కాంగ్రెస్ మండలాధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు పంపిణీ చేశారు. సర్పంచ్ నారపోగు కొండలరావు, ఎంపీటీసీ నారపోగు యాకోబు, నాయకులు కాటమనేని పుల్లయ్య, కొత్తపల్లి బసవయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

అన్నదానం

సత్తుపల్లిరూరల్: మండల పరిధిలోని రుద్రాక్షపల్లి గ్రామంలో శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ స్థల దాత దాసరి శ్రీ లక్ష్మీరెడ్డికుమారుడు సాయి వర్ధన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గురు వారం ఆలయంలో అన్నదానం నిర్వహించారు.

అన్ని రంగాల్లో పల్లెల అభివృద్ధి

ఘనంగా పల్లెప్రగతి ఉత్సవాలు
- హాజరైన జెడ్పీ చైర్మన్ కమల్‌రాజ్, ఎమ్మెల్యేలు సండ్ర, రాములునాయక్
- పంచాయతీల్లో జెండా ఆవిష్కరణ, భారీగా ర్యాలీలు



తల్లాడ: రెడ్డిగూడెం సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య



చింతకాని: పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న జెడ్పీ చైర్మన్ కమల్‌రాజ్



వైరారూరల్: రైతువేదికను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాములు నాయక్, ఎమ్మెల్సీ మధుసూదన్



ఎర్రుపాలెం: ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు



కొణిజర్ల: మల్లుపల్లిలో ర్యాలీ..



కల్లూరు: ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు



సత్తుపల్లిరూరల్: కాకర్లపల్లిలో పారిశుద్ధ్య కార్మికులను సన్మానం..

చింతకాని: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పల్లెలు అభివృద్ధి చెందాయని జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలో నిపలు గ్రామాల్లో గురువారం నిర్వహించిన పల్లెప్రగతి దినోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం నర్సింహాపురం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న గ్రామ పంచాయతీ కార్యాలయ భవనానికి భూమిపూజ చేశారు. తిరుమలాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని కమలరాజ్ ప్రారంభించారు. గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, జెడ్పీటీసీ పర్చగాని తిరుపతి కిషోర్, ఎంపీపీ కోపూరి పూర్ణయ్య,తహసీల్దార్ మంగీలాల్, ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్, రైతుబంధు సమితి జిల్లా సభ్యులు మంకెన రమేష్, సర్పంచ్‌లు బండి సుభద్ర, ప్రవీణ, రమాదేవి, అధికారులు, సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్యం కేసీఆర్‌తోనే సాధ్యం..

తల్లాడ: గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం తెచ్చేందుకు సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో మండలంలోని రెడ్డిగూడెం, కొడవటిమెట్ట గ్రామాల్లో గురువారం పల్లెప్రగతి దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నాడు నేడు కార్యక్రమంలో భాగంగా పిల్లతో ముచ్చటించారు. మంగాపురం గ్రామంలో పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. గ్రామంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్నేహలత, శిక్షణా కలెక్టర్ రాధికా గుప్తా, ఎంపీపీ దొడ్డా శ్రీనువాసరావు, ఎంపీడీఓ రవీంద్రరెడ్డి, ఎంఈఓ దామోదరప్రసాద్, ఎస్సై సురేష్, తల్లాడ సొసైటీ అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, రైతుబంధు మండల కన్వీనర్ డి.వెంకట్‌లాల్, సర్పంచులు బద్దం నిర్మల, వరపర్ల ఉమా ఉదయ్, బద్దం కోటిరెడ్డి, వజ్రాల రామిరెడ్డి, జీవీఆర్, కిరణ్, పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ధ్యేయం..

వైరారూరల్: తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నారని ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ అన్నారు. మండలంలోని గొల్లపూడి గ్రామంలో రూ. 20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డు, నూతన పంచాయతీ భవనం, రైతు వేదికను గురువారం ఎమ్మెల్సీ తాతా మధుసూదన్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం పంచాయతీ కార్మికులను శాలువాలతో సన్మానించి ప్రశంసపత్రాలను అందజేశారు. అంతకు ముందు గొల్లపూడి నుండి అష్ణగుర్తి వరకు భారీ మోటర్ సైకిల్ ర్యాలీ నిర్వహించి అష్ణగుర్తిలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. రైతుబంధు జిల్లా అధ్యక్షుడు నల్లమల్ల వెంకటేశ్వరరావు, వైరా ఏఎంసీ చైర్మన్ బీడీకే రత్నం, ఎంపీపీ వేల్పుల పావని, జెడ్పీటీసీ నంబూరి కనకదుర్గ, సర్పంచ్ పసుపులేటి వినోద, ఎంపీటీసీ బాణాల వెంకటనర్సమ్మ, వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు షేక్. లాల్ మహ్మద్, రైతు బంధు మండల కన్వీనర్ రవీందర్‌రెడ్డి, పసుపులేటి మోహన్‌రావు, వెంకటేశ్వర్లు, కట్టా కృష్ణార్జున్‌రావు, కాపా మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కొణిజర్ల: మండలంలోని 27 పంచాయతీలలో పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డులు, వన నర్సరీలను అలంకరించారు. గ్రామాలలో ప్రగతి ర్యాలీ నిర్వహించి పంచాయతీ కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించారు. ఎంపీడీఓ ఆర్ రమాదేవి, ఎంపీఓ పి ప్రభాకర్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు

ఎర్రుపాలెం: మండలంలోని గ్రామాల్లో పల్లె ప్రగతి దినోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణలు చేశారు. ఎంపీపీ దేవరకొండ శిరీష, ఎంపీడీఓ బి.శ్రీనివాసరావు, పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

బోనకల్: మండలంలోని అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పల్లె ప్రగతి దినోత్సవం సందర్భంగా సర్పంచ్‌లు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ర్యాలీ నిర్వహించి గ్రామసభ ఏర్పాటు చేశారు.

వేంసూరు: మండలంలోని 26 గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు జెండా ఆవిష్కరించి, పంచాయతీ సిబ్బందిని సన్మానించారు.

సత్తుపల్లిరూరల్: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో పల్లెప్రగతి దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాల ఆవిష్కరించి పారిశుధ్య కార్మికులను సన్మానించారు. ఎంపీడీఓ సుభాషిణి, ఎంపీపీ దొడ్డా హైమావతి, సర్పంచ్‌లు, అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

కల్లూరు: బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మేజర్ గ్రామ పంచాయతీలో సర్పంచ్ లక్కినేని నీరజ జెండా ఆవిష్కరించారు. అనంతరం గ్రామ సభ నిర్వహించి పారిశుధ్య కార్మికులకు ప్రశంసాపత్రాలు అందచేశారు. మానవహారం, బైక్ ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ బాబ్జిప్రసాద్, ఎంపీడీఓ బి.రవికుమార్, ఎస్సై రఘు, ఏపీఎం ఎం వెంకట్రామారావు, ఈఓ సీహెచ్ కృష్ణారావు, రైతు సమితి మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు, మాజీ జెడ్పీటీసీలు మేకల కృష్ణ, జర్పలా లీలావతి, కొరకొప్పు ప్రసాద్, పెడకంటి రామకృష్ణ, ఉబ్బన వెంకటరత్నం, ఏనుగుల అంజి తదితరులు పాల్గొన్నారు.

ముదిగొండ: మండలంలో 126 మంది మల్టీ పర్పస్ వర్కర్‌లను సన్మానించారు. ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంపీఓ సూర్యనారాయణ, సర్పంచ్‌లు వల్లూరి వరలక్ష్మి, కన్నయ్య, రమ, రామారావు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

కల్లూరు రూరల్: తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పల్లెప్రగతి కార్యక్రమంలో జెండాను సర్పంచ్ నామా రాధమ్మ ఆవిష్కరించారు. పీఓ వీరస్వామి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, వార్డు మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.



వేంసూరు: లింగపాలెంలో..



బోనకల్: మల్టీపర్పస్ వర్కర్లకు సన్మానం..



ముదిగొండ: కమలాపురంలో జెండావిష్కరణ..



కల్లూరు రూరల్: జెండా వందనం చేస్తున్న దృశ్యం

పోలింగ్ స్టేషన్ల పరిశీలన..

ముదిగొండ: ముదిగొండలోని పోలింగ్ స్టేషన్లను గురువారం ఖమ్మం ఆర్డీఓ రవీంద్రనాథ్ పరిశీలించారు. ముదిగొండ కేంద్రంలోని ఎన్నికల స్టేషన్ల లోని వసతులను పరిశీలించి ఆరా తీశారు. తహసీల్దార్ శిరీషను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వహీదా, సిబ్బంది పాల్గొన్నారు.

'ఐ టీడీపీ' ప్రధాన కార్యదర్శి సునీల్



సునీల్‌కుమార్

మధిర: సభ్యత్వ నమోదు, కార్యకర్తల అభిప్రాయాలు తెలుసుకునేందుకు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యాన ఇటీవల 'ఐ టీడీపీ' యాప్‌ను ప్రవేశపెట్టారు. యాప్ నిర్వహణ కమిటీ జనరల్ సెక్రటరీగా మధిరకు వేమూరి సునీల్‌కుమార్‌ను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన టీడీపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్, ఉపాధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, పట్టణ అధ్యక్షులు మల్లాది హన్మంతరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా చంద్రశేఖర్



చంద్రశేఖర్

సత్తుపల్లిటౌన్: ఐ టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా సత్తుపల్లికి చెందిన రాచర్ల చంద్రశేఖర్ నియమితులయ్యారు. ఆయనకు రాష్ట్ర అధ్యక్షుడు టి.హరికృష్ణ గురువారం ఉత్తర్వులు అందించారు.

నోట్ పుస్తకాల పంపిణీ



నోట్ పుస్తకాల పంపిణీ చేస్తున్న ఎంఈఓ

కొణిజర్ల: మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలకు మంజూరైన నోట్ పుస్తకాలను శుక్రవారం మండల విద్యాధికారి మోదుగు శ్యాంసన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎల్ఎన్ మండల నోడల్ అధికారి దామాల పుల్లయ్య, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

బాబా ఆలయాల్లో పూజలు

ఎర్రుపాలెం: మండలంలోని భీమవరం, తక్కెళ్ల పాడు, ఎర్రుపాలెం గ్రామాల్లో శ్రీసాయినాథుడి ఆలయాల్లో గురువారం అర్చకులు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. బాబా వారికి పంచామృతాలతో అభిషేకాలు చేశారు. మండలకేంద్రంలోని శ్రీసాయిబాబా ఆలయంలో గ్రామానికి చెందిన కంచర్ల శ్రీనివాసరావు రేణుక దంపతులు, ముప్పిడి శ్రీహరి-రాజ్యలక్ష్మి దంపతులు భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కంచర్ల వెంకటస్వామి పాల్గొన్నారు.

రశీదు లేకుండా విత్తనాలు తీసుకోవద్దు



ఏన్కూరు: తనిఖీ చేస్తున్న అధికారులు

ఏన్కూరు: రశీదు లేకుండా విత్తనాలు తీసుకోవద్దని టాస్క్‌ఫోర్స్ అధికారులు సూచించారు. మండల కేంద్రంలో విత్తనాల దుకాణాలను గురువారం టాస్క్‌ఫోర్స్ అధికారులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతులు స్థానిక డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి నర్సింహారావు, టాస్క్‌ఫోర్స్ అధికారులు ఏసీపీ వెంకటేశ్వరరావు, ఏఎస్సై రామారావు, సిబ్బంది ఘనిపాషా, ఖాసీం అలీ, శ్రీనివాసరావు, రవి పాల్గొన్నారు.

తల్లాడ: రైతులు విత్తనాలు కొనుగోలు చేసే విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి ఎండీ.తాజుద్దీన్ అన్నారు. గురువారం ఆయన మండలకేంద్రంలో మాట్లాడుతూ... లైసెన్స్ కలిగిన అధీకృత డీలర్ వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని, రశీదు తప్పనిసరిగా తీసుకోవాలని, విత్తన ప్యాకెట్లపై ఉన్న లేబుల్ వివరాలను పరిశీలించి కొనాలన్నారు. అడ్వాన్స్ బుకింగ్ చేసుకోవాలనీ గ్రామాల్లో తిరుగుతూ గిఫ్ట్‌ల ఆశ చూపే వారిని, మూడు సంవత్సరాల పంటకాలం అంటూ ప్రచారం చేసే వారిని నమ్మొద్దని ఏఓ తెలిపారు.

భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు



మధిర: కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. పలువురు నాయకులు పాదయాత్ర చేస్తున్న భట్టిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.

– సాక్షి నెట్‌వర్క్



సత్తుపల్లిలో..



వైరా: భట్టి దంపతులను సన్మానిస్తున్న లక్ష్మీపురం సర్పంచ్ పద్మావతి, నాయకుడు బాలాజీ



ముదిగొండలో..

సీఐటీయూ నాయకుడు మృతిపై సంతాపం

వైరా: పట్టణానికి చెందిన సీఐటీయూ సీనియర్ నాయకుడు కురెవెల్లి రవి(42) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. ఈమేరకు సీపీఎం, సీఐటీయూ నాయకులు తోట నాగేశ్వరరావు, అనుమోలు రామారావు, గొల్లపూడి ప్రకాశరావు, హరి అప్పారావు, గుడిమెట్ల రజిత, వెంకటేశ్వరరావు, మోహనరావు తదితరులు మున్సిపాలిటీ పరిధిలోని సోమవరంలో రవి మృతదేహం వద్ద నివాళులర్పించారు. అలాగే, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

ఏన్కూరు: మండలంలోని రాయమాదారంలో మాజీ సర్పంచ్ తూము రామయ్య అనారోగ్యంతో మృతి చెందగా సీపీఎం నాయకులు నివాళులర్పించారు. సీపీఎం రాష్ట్ర నాయకుడు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావుతో పాటు బండి పద్మ, షేక్ జానీ, భూపతి శ్రీను, గుండా సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూవివాదంలో ముగ్గురిపై కేసు

చింతకాని: మండలంలోని నాగిలిగొండలో భూమి విషయమై జరిగిన గొడవలో కుటుంబీకులపై పోలీసులు కేసు నమోదు చేశారు. గ్రామానికి చెందిన పంది రాములు కుమారులైన మురళీకృష్ణ, మధుసూదన్‌రావు వ్యవసాయ భూమి విషయంలో గొడవ పడుతున్నారు. దీంతో తండ్రి రాములు, తల్లి సామ్రాజ్యం, చిన్న కుమారుడు మధుసూదన్‌రావు కలిసి పెద్ద కుమారుడైన మురళీకృష్ణ, ఆయన భార్య జ్యోతిపై దాడి చేయగా గాయాలయ్యాయి. ఘటనపై జ్యోతి ఇచ్చిన ఫిర్యాదుతో మురళీకృష్ణ తల్లిదండ్రులు, సోదరుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పొదిల వెంకన్న తెలిపారు.

నిప్పు పెట్టిన వారిపై..

కల్లూరు రూరల్: మండలంలోని పల్లె ప్రకృతి వనాలకు నిప్పుపెట్టి నాశనం చేసిన వారిపై క్రిమినల్ కేసులు పెడుతున్నామని ఎంపీడీఓ వీరాస్వామి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రహదారుల వెంట హరితహారంలో భాగంగా నాటిన మొక్కలకు నిప్పుపెట్టి నాశనం చేస్తున్నారన్నారు.

నిందితులను గుర్తించాలి

మధిర: పట్టణ సమీపంలోని రాయపట్నం బ్రిడ్జి వద్ద ఆయిల్ ఫామ్ తోట అగ్ని ప్రమాదానికి కారకులైన నిందితులను పోలీసులు వెంటనే గుర్తించాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి కోరారు. ఈ నెల 14న జరిగిన అగ్ని ప్రమాదంలో శ్రీధర్ రెడ్డికి చెందిన 30 ఎకరాల ఆయిల్ పామ్ తోటలో సుమారు నాలుగు ఎకరాల్లో ఉన్న ఆయిల్ పామ్ చెట్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఘటనా స్థలాన్ని గురువారం కొండపల్లి శ్రీధర్ రెడ్డితో పాటు నాయకులు సందర్శించారు. నాయకులు ఏలూరి నాగేశ్వరరావు, చిలువేరు సాంబశివరావు, పాపట్ల రమేష్ తదితరులు ఉన్నారు.

ఓటు నమోదు చేసుకోవాలి

ఏన్కూరు: మండలంలో 18 ఏళ్ల నిండిన వారు ఓటుహక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ ఎండి.ముజాహిద్ కోరారు. మండల కేంద్రంలో ఇంటింటి సర్వే గురువారం నిర్వహించారు. ఓటర్ కార్డులో తప్పు ఒప్పులు ఉన్నవారు బీఎల్ఓలను సంప్రదించాలని కోరారు. బీఎల్ఓలు శ్రీనివాస్, అరుణ పాల్గొన్నారు.


బియ్యం అక్రమ రవాణాకు పాల్పడితే చర్యలు

బియ్యం అక్రమ రవాణాకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ యండి ముజాహిద్ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రేషన్‌దుకాణం డీలర్లు, మీ సేవ నిర్వాహకులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా నగదు వసూలు చేస్తే నేరుగా ఫిర్యాదు చేయాలన్నారు. డిప్యూటీ తహసీల్దార్ రవీందర్, ఆర్ఐ రాజశేఖర్ పాల్గొన్నారు.

సెలవులు ప్రకటించాలి

ఏన్కూరు: ఎండలు విపరీతంగా ఉండడంతో పాఠశాలలకు ప్రభుత్వం సెలవులు ప్రకటించాలని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కొవ్వూరి నాగేశ్వరావు అన్నారు. మండల కేంద్రంలో గురువారం బీజేపీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎండలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు అస్వస్థతకు గురవుతున్నారని, ప్రభుత్వం స్పందించాలని కోరారు. నాయకులు రమేష్, రాందాస్, శశికిరన్ పాల్గొన్నారు.

వైభవంగా గంగానమ్మ బోనాలు



ఎర్రుపాలెం: జలాభిషేకానికి వస్తున్న భక్తులు



బోనకల్: ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

ఎర్రుపాలెం: మండలంలోని కొత్తపాలెం గ్రామంలో గురువారం గంగానమ్మ అమ్మవారి బోనాల జాతర కార్యక్రమాన్ని గ్రామస్తులు వైభవంగా నిర్వహించుకున్నారు. ఇటీవల గ్రామంలో గంగానమ్మ ఆలయాన్ని నిర్మించి విగ్రహాన్ని ప్రతిష్ఠ చేశారు. ఈ మేరకు 16 రోజులు పండుగ కావడంతో మహిళలు జలాభిషేకం చేశారు. మండలంలోని రేమిడిచర్ల,రామాపురం, ఎర్రుపాలెం తదితర గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద భక్తులకు సామూహిక అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ప్రతిష్ఠాపన మహోత్సవం

బోనకల్: మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలో వైకుంఠధామం వద్ద ఏర్పాటు చేసిన శివలింగం, శివుని విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు.రూ 4.50లక్షల వ్యయంతో వాసిరెడ్డి పిచ్చయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు వాసిరెడ్డి మోహన్‌రావు శివుని విగ్రహాన్ని, శివలింగాన్ని ఏర్పాటు చేశారు. శివాలయ అర్చకులు వెంకటేశ్వర శర్మ వేదమంత్రాల నడుమ కలశపూజ నిర్వహించగా బంధం నాగేశ్వరరావు ప్రారంభించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలమర్రి నాగేశ్వరరావు, కటకం శ్రీను, పోపూరి శేషుబాబు, బంధం హుస్సేన్, వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, బంధం వెంకటస్వామి, భిక్షపతి, వెంకటకృష్ణ పాల్గొన్నారు.